● ముగిసిన పదవీకాలం
నేటి నుంచి మున్సిపాలిటీల్లో ప్రత్యేకాధికారుల పాలన

మణికొండ, జనవరి 25 : రాజేంద్ర నగర్ నియోజకవర్గ పరిధిలోని మణి కొండ, నార్సింగి, బండ్లగూడ, శంషా బాద్ మున్సిపాలిటీల పాలకవర్గం పదవీకాలం శనివారంతో ముగిసింది. ఇకపై ఆయా మున్సిపాలిటీల్లో ప్రత్యేక అధికారుల పాలన మొదలుకానుంది. గత ఐదేళ్లుగా మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లుగా కొనసాగిన వారంతా మాజీలుగా మారారు. ఇకపై ప్రజలంతా నేరుగా ప్రత్యేక అధికారు లను కలిసి తమ సమస్యలను విన్న వించుకోవాల్సి ఉంటుంది. ఐదేళ్లుగా ప్రజాప్రతినిధులుగా కొనసాగిన వారు శనివారం తమ సోషల్‌మీడియా పేజీల్లో తమను ఎన్నుకుని సేవచేసే అవకాశం కల్పించిన ప్రజలకు ధన్యవా దాలు తెలిపారు. మూడు మున్సిపాలి టీలకు రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి లేదంటే మరో అధికారిని ఖరారు చేసే అవకాశాలున్నట్లు తెలిసింది.

నాస్తిక మేళాను విజయవంతం చేయాలి

హిమాయత్‌నగర్, జనవరి 25: సమాజంలో మూఢవిశ్వాసాల నిర్మూ లనపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేం దుకు ఫిబ్రవరి 8, 9 తేదీల్లో ఆంధ్ర ప్రదేశ్‌లోని మంగళగిరి చార్వాక ఆశ్ర మంలో 33వ జాతీయ నాస్తిక మేళా నిర్వహిస్తున్నట్లు నాస్తిక సమాజం ప్రతి నిధులు తెలిపారు. మేళాకు సంబంధిం చిన కరపత్రాన్ని శనివారం హిమాయ త్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో వారు ఆవిష్కరించి మాట్లాడారు. కొంతమంది అమాయక ప్రజలను మూఢవిశ్వాసాలతో మోసం చేస్తూ వా రిని బలహీన పరుస్తున్నారని పేర్కొ న్నారు. అభ్యుదయ, ప్రగతిశీల, హేతు వాద, నాస్తిక వాదులందరూ మేళాకు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలు పునిచ్చారు. కార్యక్రమంలో రవికు మార్, ఇ.ఉమామహేశ్, టీ.జేఏసీ కన్వీ నర్ వేణు, నాయకులు యేసురత్నం, రవిచంద్ర, ఆనంద్‌కుమార్, సదా నంద్, అనిల్ పాల్గొన్నారు.

అర్హులు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి

● అంతటా.. జాతీయ ఓటరు దినోత్సవం
● పలుచోట్ల ర్యాలీలు

బండ్లగూడ,జనవరి 25: జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ర్యాలీ నిర్వహించారు. రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి, తాహసీల్దార్ రాములు ఓటర్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సంద ర్భంగా స్థానిక కులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆర్డీవో వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకో వాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ సుధారాణి, రెవెన్యూ అధికారులు రవి కుమార్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

ఎర్రగడ్డలోని ప్రభుత్వ మానసిక వైద్యశాలలో..

ఎర్రగడ్డలోని ప్రభుత్వ మానసిక వైద్యశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న డాక్టర్లు, సిబ్బంది

ఎర్రగడ్డ : ఎర్రగడ్డలోని ప్రభుత్వ మానసిక వైద్యశాలలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. దవా ఖాన ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్ర మంలో సూపరింటెండెంట్ డాక్టర్ అనిత, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సుధారాణి తదితరులు పాల్గొని ఓటు యొక్క ప్రాము ఖ్యతను వివరించారు. అనంతరం 'భారత దేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేం దుకు సహకరిస్తాము. కుల మత, జాతి,భాషా ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్ని కల్లో నిర్భయంగా ఓటు వేస్తాము' అని ప్రతి జ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ పద్మజ, డాక్టర్ వివశ్వన్, డాక్టర్ వెంకటసు బ్బయ్య, డాక్టర్ రమేశ్, నర్సింగ్ స్టాఫ్, కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటే బలమైన ఆయుధం

జూబ్లీహిల్స్ : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కే బలమైన ఆయుధం అని జీహెచ్ఎంసీ 19వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా పేర్కొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం యూసుఫ్‌గూడ జీహెచ్ఎంసీ కార్యాల యం లో సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. యువతీ, యువకులు 18 ఏండ్లు నిండగానే ఓటు హక్కు పొందాలన్నారు. ఓటర్లు ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును వినియో గించుకుని ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయాలని సూచించారు.

యువత చేతిలోనే దేశ భవిష్యత్

హిమాయత్‌నగర్ : యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందని బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సంద ర్భంగా శనివారం నారాయణగూడలోని కాలేజీ ఆవరణంలో ర్యాలీ, అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే ప్రజా స్వామ్యం మరింత బలోపేతమవుతుందని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేఆర్ కాలేజీలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్

జూబ్లీహిల్స్‌లో వియరా ఫైన్ సిల్వర్ షోరూమ్

● ప్రారంభించిన సినీనటి అనుపమ పరమేశ్వరన్

నగలను చూపుతున్న సినీనటి అనుపమా పరమేశ్వరన్, షోరూమ్ నిర్వాహకులు

సిటీ బ్యూరో, జనవరి 25(నమస్తే తెలం గాణ): జూబ్లీహిల్స్‌లో వియరా ఫైన్ సిల్వర్ జ్యూయలరీ షోరూమ్ శనివారం ప్రారంభ మైంది. సినీ నటి అనుపమ పరమేశ్వరన్ ముఖ్య అతిథిగా విచ్చేసి షోరూమ్‌ను ప్రారం భించారు. తెలంగాణలో వియరా సిల్వర్ షోరూమ్‌ను ప్రప్రథమంగా జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ పిల్లర్ నెంబర్ 1604 వద్ద ఏర్పాటు చేశామని ఎండీ లలిత్‌కుమార్ వెల్లడించారు. వినియోగదారులకు డిస్కౌంట్‌తో పాటు నాణ్యమైన ఆభరణాలను అందిస్తామన్నారు. నగల పరిశ్రమలో తమకు 75 సంవత్సరాల అనుభవం ఉందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, ప్రముఖ సినీ దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి, ఏపీ హైకోర్టు జడ్జి జస్టిస్ డాక్టర్ వీఆర్‌కే సాగర్, వాల్యూ జోన్ హైపర్ మార్ట్ చైర్మన్ పి.వెంక టేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు మల్లన్న స్వామి కల్యాణోత్సవం

మణికొండ : పుప్పా లగూడలో ఆదివారం మల్లన్న స్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు కురు మ సంఘం అధ్యక్షుడు సురేశ్‌కురుమ తెలిపారు.

మణికొండలో వెర్నాన్ స్కిన్ క్లినిక్ ప్రారంభం



మణికొండలో వెర్నాన్ స్కిన్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న సుమ కనకాల, డాక్టర్ రజత్‌కుమార్

మణికొండ, జనవరి 25: మణి కొండలో వెర్నాన్ స్కిన్ క్లినిక్‌ను శని వారం ప్రముఖ యాంకర్, నటి సుమ కనకాల, మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ రజత్‌కుమార్ ప్రారం భించారు. చర్మ సంరక్షణ, ఆస్తెటిక్స్ సేవల్లో సంస్థ 10 సంవత్సరాలను విజయవంతంగా జరుపుకుంటు న్నది. చిన్న క్లినిక్‌గా ప్రారంభమైన వెర్నాన్ స్కిన్ క్లినిక్ ఇప్పుడు మూడు శాఖలతో ఒక విశ్వసనీయ శ్రేణిగా అభివృద్ధి చెందిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రపంచస్థాయి, సుల భతరమైన చర్మ సంరక్షణ అందించ డమే వెర్నాన్ క్లినిక్ లక్ష్యమన్నారు. కట్టు బాటు చర్మ, జుట్టు సంరక్షణలో తగినంత అవగాహనను పెంచడం, ప్రతి చికిత్సను వ్యక్తి గత అవసరాలకు అనుగుణంగా రూపొందిం చడం ద్వారా ప్రతి క్లయింట్ ఆత్మవిశ్వాసం పెంపొందించుకునేలా చేస్తున్నట్లు తెలిపారు. నిపుణులైన డైర్మటాలజిస్ట్‌లతో కూడిన టీమ్ సహాయంతో క్లినిక్ ప్రతి క్లయింట్‌కు అత్యు త్తమ సేవలు అందిస్తుందన్నారు. కార్యక్ర మంలో నిర్వాహకులు, ప్రజలు పాల్గొన్నారు.

నార్సింగిలో హ్యుండయ్ క్రెటా ఎలక్ట్రిక్ కార్ల షోరూం ప్రారంభం

సిటీ బ్యూరో, జనవరి 25 (నమస్తే తెలంగాణ): నార్సింగి గీతా హ్యుండయ్ షోరూంలో హ్యుండయ్ క్రెటా ఎలక్ట్రిక్ కార్లను లాంచ్ చేసినట్లు నిర్వాహకులు శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా నార్సింగి కౌన్సిలర్ అశోక్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కే కిరణ్ హాజరయ్యారు. కార్యక్రమంలో షోరూమ్ జీఎం ఏ నాగేందర్, బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయొద్దు.. : కార్పొరేటర్

జూబ్లీహిల్స్,జనవరి 25 : బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా పరిసరా లను శుభ్రంగా ఉంచే బాధ్యత అంద రిపై ఉందని రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రహ్మత్‌నగర్ డివిజన్ రాజీవ్‌గాంధీ నగ ర్‌లో శానిటేషన్ డ్రైవ్‌ను పరిశీలించారు. ప్రతి ఇంటికీ స్వచ్ఛ ఆటో వెళ్లి చెత్త సేక రించేలా చర్యలు తీసుకోవాలని శానిటే షన్ అధికారులకు సూచించారు. కార్య క్రమంలో సూపర్‌వైజర్ విజయ్ కుమార్, ఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

మైనర్ డ్రైవింగ్‌పై ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

బోరబండ బస్ టెర్మినల్ చౌరస్తాలో మైనర్లకు సూచనలు చేస్తున్న ట్రాఫిక్ ఎస్సై ఖాజామియా, సిబ్బంది

ఎర్రగడ్డ, జనవరి 25: ఎస్ ఆర్ నగర్ పోలీసులు శనివారం బోరబండలో మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మోతీనగర్- బోరబండ చౌరస్తా ప్రధాన రహదారిలో మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపు తుండటంతో ఈ మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతు న్నాయని, నివారణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ట్రాఫిక్ ఎస్సై ఖాజామియా పేర్కొన్నారు. బోరబండ బస్ టెర్మినల్ చౌరస్తాలో పలు వురు మైనర్లు ద్విచక్ర వాహనాలను నడు పుతూ పట్టుబడ్డారు. వారిలో చాలామంది తప్పించుకుని రాంగ్‌రూట్లో వెళ్లటానికి ప్రయ త్నించగా సిబ్బంది అడ్డుకున్నారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేని పిల్లలు వాహ నం నడపకుండా ఉండేలా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని ఎస్ఐ పేర్కొన్నారు.

ఫంక్షన్ హాల్ పనులను సకాలంలో పూర్తి చేయాలి

మణికొండ, జనవరి 25: ప్రజా అవస రాల కోసం చేపడుతున్న పనులను సకా లంలో పూర్తి చేయాలని నార్సింగి మున్సిపా లిటీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణాశ్రీని వాస్ సూచించారు. మున్సిపాలిటీ పరిధి లోని మంచిరేవులలో మల్టీపర్పస్ ఫంక్షన్‌హా ల్‌ను శనివారం చైర్‌పర్సన్, డీఈఈ నరేశ్, ఏఈ శ్రీనివాస్, కాంట్రాక్టర్ అవినాష్‌తో కలిసి సందర్శించి పనులను పరిశీలించారు. ఫంక్షన్ హాల్‌ను రూ. 4.50 కోట్లతో నిర్మిస్తు న్నట్లు తెలిపారు. పర్యటనలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హైదర్‌గూడ శ్మశానవాటికలో వసతులు కల్పించాలి

అభివృద్ధి పనులను అధికారులకు వివరి స్తున్న మాజీ కౌన్సిలర్ సోమారం రవీందర్

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 25: అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలోని శ్మశానవాటికలో వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ కౌన్సిలర్ సోమారం రవీందర్ అన్నారు. ఈ విషయంపై నెల రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రజా వేదిక ద్వారా వినతిపత్రం అందజేయ డంతో శనివారం గ్రేటర్ హైదరాబాద్ మున్సి పల్ కార్పొరేషన్ అధికారులు శ్మశానవాటి కను పరిశీలించారు. శ్మశానవాటికకు కాం పౌండ్ వాల్, స్ట్రీట్ లైట్లు, కుర్చీలు, బెంచీలు, స్నానాల గదులతోపాటు వివిధ సదుపా యాలు కల్పించాలని రవీందర్ అధికారు లను కోరారు. త్వరలోనే శ్మశానవాటిక అభి వృద్ధి కోసం తగు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. వనం నర్సింహ, రాజ్‌కుమార్, బాలసుబ్ర హ్మణ్యం, శ్రీకాంత్, బాలమురళీకృష్ణ, శ్రీని వాస్, భాస్కర్, చంద్రయ్య పాల్గొన్నారు.

ఎర్రకుంట తండా ప్రభుత్వ పాఠశాలకు చేయూత

ఎర్రకుంట తండా ప్రభుత్వ పాఠశాల భవనానికి రంగులు వేయిస్తున్న దాతలు

శంషాబాద్ రూరల్, జన వరి 25 : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరిం చాలని ఎర్రకుంట తండా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మసోద తెలిపారు. మండలంలోని ఎర్రకుంట తండా ప్రభుత్వ పాఠశాల భవ నానికి రంగులు వేయాలని కోరడంతో మాజీ ఉప సర్పంచ్ కట్రావత్ రాజూనాయక్, శ్రీను స్పందించి రంగులు వేయించారు. ముడా వత్ సందీప్ పాఠశాల ఆవరణలో 40 మొ క్కలు నాటారు. పాఠశాల అభివృద్ధికి సహక రిస్తున్న వారందరికీ ప్రధానోపాధ్యాయు రాలు ధన్యవాదాలు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 25: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టే షన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గణేశ్‌న గర్ ప్రభుత్వ పాఠశాల ప్రాంతంలో ఓ వ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు స్థాని కులు పోలీసులకు సమాచారం అందిం చారు. సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీ లించగా సుమారు 50 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. వివరాల కోసం స్థానికంగా వాకబు చేయగా చుట్టు పక్కల ప్రాంతాల్లో భిక్షాటన చేస్తూం టాడని తెలిసిందన పోలీసులు పేర్కొ న్నారు. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలి పారు. మృతుడి సంబంధీకులు మైలా ర్‌దేవ్‌పల్లి పోలీసులను సంప్రదించా లని పేర్కొన్నారు.

31న మణికొండలో 'కేసీఆర్ క్రికెట్ టోర్నీ'

మణికొండ, జనవరి 25 : మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు(కేసీఆర్) పేరుతో ఈనెల 31న మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉపేంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో 'కేసీఆర్ ట్రోఫీ' క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస క్తిగల వారు ఈనెల 28లోగా 9703 899933, 830 9269046 నంబ ర్లకు ఫోన్ చేసి సంప్రదించవచ్చన్నారు. టోర్నమెంట్ చాంపియన్ జట్టుకు రూ.75వేలు, రన్నరప్‌కు రూ. 50 వేలు, రెండో రన్నరప్ జట్టుకు రూ. 25వేల నగదుతో పాటు ట్రోఫీ అంద జేస్తామని పేర్కొన్నారు. జనవరి 31న సాయంత్రం పోటీలు ప్రారంభమవు తాయని, క్రికెట్ ఆట ప్రాంగణ వివరా లను త్వరలోనే తెలుపుతామన్నారు.

నేడు బైక్ ర్యాలీ

హిమాయత్‌నగర్, జనవరి 25: వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరణ చేసేందుకు కేంద్రం తీసుకువచ్చిన నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని ఆదివారం ఆర్టీసీ క్రాస్ రోడ్ నుంచి ఇందిరాపార్క్ వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ పశ్యపద్మ శనివారం ప్రకటనలో తెలిపారు. రైతులకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని,రైతులు పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

వినాయక్‌నగర్‌లో గుడి స్థలం కబ్జా!

● అధికార పార్టీ నేతల అండదండలతో బరితెగింపు
● చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

వినాయక్‌నగర్ పర్వతాంజనేయ స్వామి ఆలయం వెనుక చదును చేస్తున్న స్థలం

బంజారాహిల్స్,జనవరి 25: గుడి, బడి, రోడ్డు కాదేదీ కబ్జాకు అనర్హం అంటున్నారు కొంతమంది లీడర్లు.. జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో అధికార పార్టీ నాయ కుల అండదండలతో కొందరు ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తున్నారు. తాజాగా ఆల యాల స్థలాలపైనా కన్నేశారు. ఫిలింనగర్ వినాయక్‌నగర్‌లోని పర్వతాంజనేయ స్వామి ఆలయం చుట్టూ కొండమీద ఉన్న ఖాళీ స్థలాన్ని చదును చేస్తూ ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని స్థానికులు రెవెన్యూ అధి కారులకు ఫిర్యాదు చేశారు.

పర్వతాంజనేయ స్వామి ఆలయానికి వినాయక్‌నగర్ బస్తీనుంచి ఉన్న మెట్లదారిని మూసేసి ఆ స్థలాన్ని ప్లాట్లుగా చేస్తున్నారని, సుమారు 200 గజాల మేర స్థలాన్ని కొందరు ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తు న్నారు. స్థానిక రెవెన్యూ సిబ్బందిని మచ్చిక చేసుకున్న కొంతమంది నేతలు ఏకంగా ఆల యానికి చెందిన స్థలాన్ని దిగమింగేందుకు ప్రయత్నించడంపై మండిపడుతున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగు తున్నా రని వారుఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కళ్లముందే ఆలయ స్థలం కబ్జాకు గురవు తున్నా షేక్‌పేట మండల రెవెన్యూ సిబ్బంది పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి ఆలయ స్థలం కబ్జాను అడ్డుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

వర్గీకరణకు ఆర్డినెన్స్ జారీ చేయాలి

అభివాదం చేస్తున్న న్యాయవాద జేపీసీ ప్రతినిధులు

ఖైరతాబాద్, జనవరి 25 : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకర ణపై వెంటనే ఆర్డినెన్స్ జారీ చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు మద్ద తుగా తెలంగాణ న్యాయవాద జేపీసీ ఆధ్వర్యంలో సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వ హించారు. హైకోర్టు సీనియర్ న్యాయవాదులు వి. రఘునాథ్, జి. శారదా గౌడ్ మాట్లాడుతూ.. 30 ఏండ్లుగా ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చేసిన పోరాటానికి ఫలితం దక్కే సమ యంలో కొందరు అడ్డుకుంటున్నారని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులు మాదిగలకు దక్కడం లేదన్నారు. దేశంలోనే అత్యున్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పును ధిక్కరించడం, కించ పర్చడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్ష ణమే వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీనియర్ న్యాయవా దులు ఎర్ర జగన్, ప్రభుత్వ ప్లీడర్, బార్ కౌన్సిల్ సభ్యులు సునీల్‌కుమార్ గౌడ్, జనా ర్దన్‌గౌడ్, మల్లారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, రవీం దర్, మణికుమార్, విష్ణు, శాంతి భూషణ్, నవీన్ వాసిరెడ్డి, భూపతి, రమేశ్, వసంత రావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఐటీ కళాశాలలో ఏఐ హాక్ డే

ఏఐ హాక్‌డే కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

మణికొండ, జనవరి 25: విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాలను ఉపయోగించుకొని రాణించాలని ఎంజీఐటీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి.చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాల జీ ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐ హాక్ డే 2025 కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఏఐసీటీఈ, యూజీసీ ఈ సంవత్సరం ఏఐ సంవత్సరంగా ప్రకటించిం దన్నారు. ఈ మేరకు ఎంజీఐటీ నుంచి సుమారు 75 టీమ్‌లు, ముగ్గురు సభ్యులు వివిధ విభాగాల నుంచి పాల్గొన్నారు. ప్రొఫె సర్ టీవీ రజనీకాంత్ మాట్లాడుతూ.. ఎంజీ ఐటీ విద్యార్థులు ఈ వెంట్లో మార్గదర్శనం, ప్రోత్సాహం అందిం చాలని జ్యూరీ సభ్యు లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె.సుధాకర్‌రెడ్డి, హెచ్‌వోడీలు డాక్టర్ సిఆర్‌కె రెడ్డి, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ ఎం.రమాబాయి, కోఆర్డినేటర్ శ్యామ్ సుందర్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

ట్రస్మా నుంచి బహిష్కరణ

హిమాయత్‌నగర్, జనవరి 25: సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ట్రస్మా రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు ఎస్.శేఖర్‌రెడ్డి, రంగారెడ్డి అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు జి.నారాయణరెడ్డిని బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (ట్రస్మా) శనివారం ఒక ప్రక టనలో తెలిపింది.ట్రస్మా నియమ,నిబంధ నలను పాటించకుండా సంఘ వ్యతిరేక చర్యలకు శేఖర్‌రెడ్డి,నారాయణరెడ్డి పాల్ప డుతున్నారని రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి,కోశాధి కారి కె.శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతి నిధి రామచందర్, ఉపాధ్యక్షుడు రామన ర్సయ్య,నేతలు అనంతరెడ్డి, రాంరెడ్డి సోమ శేఖర్ గౌడ్ తెలిపారు.

అభివృద్ధి పనుల పరిశీలన

బండ్లగూడ,జనవరి 25 : అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేప ట్టాలని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ కాంట్రాక్టర్‌కు సూచించారు. శని వారం కార్పొ రేటర్ పద్మశ్రీ హిల్స్‌కాలనీలో హెచ్ఎండీఏ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ.. అభివృ ద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా..: కార్పొరేటర్

బండ్లగూడ, జనవరి 25 : ప్రజా సంక్షేమమే తన లక్ష్యమని కార్పొరేటర్ మాలతీనాగరాజు పేర్కొన్నారు. శని వారం కార్పొరేటర్ వెస్టర్న్ కాలనీలో రూ. 69 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించి మాట్లా డారు. ప్రజలకు అన్ని వేళలా అందు బాటులో ఉంటానన్నారు. కార్యక్రమం లో శాంతికుమార్, నంగమల్లేశంగ్, నతానియేల్, భువనేశ్వరి, పద్మావతి, సుధాకర్,కిసాన్‌రాజు పాల్గొన్నారు.

క్యూబాపై నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

హిమాయత్‌నగర్, జనవరి 25: క్యూబాను తీవ్రవాదాన్ని ప్రోత్సహి స్తున్న దేశాల జాబితాలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేర్చడాన్ని వ్యతిరే కిస్తూ ఈనెల 28న నిరసన తెలపను న్నట్లు అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శులు కేపీఎల్, ఉబేదుల్లా, నాగే శ్వరరావు, కాచం సత్యనారాయణ శని వారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 25: కాటే దాన్ సబ్‌స్టేషన్‌లోని పలు ఫీడర్ల పరి ధిలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు సంబంధిత అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కాటేదాన్ ఫీడర్-1లో మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు అంబికా ఫుడ్స్ ఏరియా, రాజాగ్రో ఏరియా, కాటేదాన్ పారిశ్రామికవాడ, కాటేదాన్ ఫీడర్-2లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు కల్పనా మెటల్స్, విశ్వకర్మ పారిశ్రామిక ప్రాంతం, హనుమాన్ ఆలయం, కాటే దాన్ పారిశ్రామికవాడ